క్లుప్తంగా

మల్కాపూర్‌లో విచారణ



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : మండలంలోని మల్కాపూర్‌లో డీఎల్‌పీవో సురేందర్ మంగళవారం విచారణ నిర్వహించారు. గ్రామానికి చెందిన పెద్దెడ్ల నర్సింలు రోడ్డును కబ్జా చేసి ఇంటి నిర్మాణం చేస్తున్నారని కలెక్టర్‌కు అదే గ్రామానికి చెందిన సాయిబాబా ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామంలో విచారణ చేశామని, కలెక్టర్‌కు నివేదిక అందిస్తామన్నారు. ఎంపీవో ప్రకాష్ తదితరులున్నారు.

రికార్డుల తనిఖీ



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : గ్రామాల్లో ప్రతిరోజు పారిశుధ్య పనులు చేపట్టాలని ఎంపీడీవో ప్రభాకర్ చారి అన్నారు. మంగళవారం నాగిరెడ్డిపేట మండలంలోని అచ్చయ్యపల్లి, మెల్లకుంట తండా గ్రామాలను ఎంపీడీవో తనిఖీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వెంకట్ రాములు, పవిత్ర ఉన్నారు.

నాణ్యతతో పనులు చేపట్టాలి



పెద్దకొడప్‌గల్(జుక్కల్) : నాణ్యమైన పనులు చేపట్టాలని ఎంపీడీవో లక్ష్మీకాంత్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కాటేపల్లి తండాలో డ్రెయినేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో లక్ష్మీకాంత్ మాట్లాడుతూ.. డ్రెయినేజీ నిర్మాణ పనులు నాణ్యతతో నిర్మించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జీవాలకు టీకాలు



దోమకొండ : మండలంలోని అంచనూరులో జీవాలకు మంగళవారం పారుడు వ్యాధి టీకాలను వేసినట్లు మండల పశువైద్యాధికారి శివ తెలిపారు. గ్రామనికి చెందిన 200 జీవాలకు పశు సంవర్థక శాఖ ఆధ్వర్యంలో టీకాలను వేసినట్లు వివరించారు. పశువైద్య సిబ్బంది రమేష్, మాజీ సర్పంచ్ స్వామి తదితరులున్నారు.

మండల ప్రత్యేకాధికారిగా నాగరాజు



మద్నూర్(జుక్కల్) : జీపీ కార్యదర్శులు గ్రామాల్లో ఉండి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని డీఎల్‌పీవో, మండల ప్రత్యేకాధికారి నాగరాజు సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీవో కార్యలయంలో మంగళవారం డీఎల్‌పీవో నాగరాజు మండల ప్రత్యేకాధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సమావేశంలో మద్నూర్ జీపీ కార్యదర్శి సందీప్, ఎంపీవో వెంకటనర్సయ్య, కార్యదర్శులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి అన్నారు. మండలంలోని సంగోజివాడి గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. నాయకులు శివాజీ, షౌకత్ అలీ, రాజేశ్వర్ రెడ్డి తదితరులున్నారు.

పీహెచ్‌సీ తనిఖీ

లింగంపేట(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహం, పీహెచ్‌సీని మంగళవారం ప్రత్యేకాధికారి డీఆర్‌డీవో సురేందర్ తనిఖీ చేశారు. వసతి గృహంలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని సూచించారు. పీహెచ్‌సీలో పరిస్థితిని వైద్యురాలు హిమబిందును అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో నరేష్, ఏపీఎం శ్రీనివాస్ తదితరులున్నారు.

నటేశ్వర శర్మ మృతిపై సంతాపం

రామారెడ్డి : ప్రముఖ కవి సంస్కృతాంధ్ర పండితులు అష్టావధాని దాశరథి పురస్కార గ్రహీత బ్రహ్మశ్రీ డాక్టర్ అయాచితం నటేశ్వర శర్మ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందడంతో రామారెడ్డి ప్రజలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 1956 జులై 17న కామారెడ్డి జిల్లా రామారెడ్డి గ్రామంలో నటేశ్వర శర్మ జన్మించారు. రామారెడ్డి గ్రామస్తులైన నటేశ్వర శర్మ అనేక సత్కారాలు పురస్కారాలు అందుకొని రామారెడ్డి కీర్తి ప్రతిష్టలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించారని గ్రామస్తులు గుర్తు చేసుకున్నారు.



బాన్సువాడలో ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్



తాడ్వాయిలో..



మాచారెడ్డిలో రజక సంఘం ఆధ్వర్యంలో..



మద్నూర్‌లో..



బీబీపేటలో..



జుక్కల్‌లో..



ఎల్లారెడ్డిలో..

ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలి

తెలంగాణ రైతాంగ పోరాట వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతిని జిల్లావ్యాప్తంగా నిర్వహించారు. ఆమె విగ్రహాలకు ఘన నివాళులు అర్పించారు. ఆమె స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని పలువురు పేర్కొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



పట్టణంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీసీ, బహుజన సంఘాల నాయకులు



జిల్లా కేంద్రంలో ఐలమ్మ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న చైర్‌పర్సన్ ఇందుప్రియ, తదితరులు



బిచ్కుందలో రజక సంఘం ఆధ్వర్యంలో..



దోమకొండలో..



బోర్లంలో..



ఎల్లారెడ్డి పట్టణంలోని మోడల్ స్కూల్‌లో..



శెట్పల్లి సంగారెడ్డిలో..

ఆధ్యాత్మికం

హనుమాన్ ఆలయంలో అన్నదానం



మద్నూర్(జుక్కల్) : మండల కేంద్రంలోని గంగిశెట్టి హనుమాన్ ఆలయంలో మంగళవారం అన్నదానం నిర్వహించారు. శ్రావణ మాసం ముగింపు సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహించారు.

నేడు కుమార్ గణేశ్ మండలి ఆధ్వర్యంలో..

మండల కేంద్రంలోని కుమార్ గణేశ్ మండలి వద్ద బుధవారం మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేశామని మండలి అధ్యక్షుడు సంతోష్ అప్పా తెలిపారు. గణేశ్ నవరాత్రుల సందర్భంగా మద్నూర్‌కు చెందిన సాయిపటేల్ ఈ అన్నదాతగా వ్యవహరిస్తున్నారన్నారు.

శ్రీకృష్ణపరివార్‌లో కుంకుమ పూజలు



కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి పట్టణ పరిధిలోని దేవునిపల్లి శ్రీకృష్ణ పరివార్ గణేశ్ మండపం వద్ద మంగళవారం కాలనీ మహిళలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు, అన్నదానం స్వీకరించారు.

సిద్దరామేశ్వరాలయం హుండీ లెక్కింపు



భిక్కనూరు : దక్షిణ కాశీగా పేరొందిన భిక్కనూరు సిద్దరామేశ్వరాలయం హుండీని మంగళవారం లెక్కించారు. ఐదున్నర నెలల తర్వాత హుండీని లెక్కించగా రూ. 6,80,683 ఆదాయం వచ్చింది. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ సహాయ కమిషనర్ విజయరామరావు, ఆలయ ఈవో శ్రీధర్ ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ అందే మహేందర్‌రెడ్డి, ప్రతినిధులు నీల అంజయ్య, చీకోటి నాగభూషణం, పూజారులు సిద్దగిరిశర్మ, సిద్ధేశ్ పాల్గొన్నారు.

సిద్దరామేశ్వరాలయంలో పూజలు

దక్షిణకాశీగా పేరొందిన భిక్కనూరు సిద్దరామేశ్వరాలయంను దేవదాయశాఖ సహాయ కమిషనర్ విజయరామరావు మంగళవారం సందర్శించారు. ఆలయ పునర్మిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సత్కరించి స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ అందే మహేందర్‌రెడ్డి ఈవో శ్రీధర్, పూజారి సిద్దగిరిశర్మ పాల్గొన్నారు.

కాలభైరవుడికి సిందూర పూజలు



రామారెడ్డి : ప్రముఖ పుణ్యక్షేత్రం ఇసన్నపల్లి(రామారెడ్డి) శ్రీకాలభైరవుడి ఆలయలో మంగళవారం స్వామివారికి సిందూర పూజలు జలాభిషేకాలు నిర్వహించారు. ఉదయం భక్తులు స్వామివారికి మూల బావి నుంచి జలం తెచ్చి అభిషేకాలు చేశారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి భజన పాటలు భక్తులు అలపించారు. అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ప్రభుగుప్తా, అర్చకులు రాచర్ల శ్రీనివాసశర్మ, వంశీకృష్ణ శర్మ నాగరాజు పాల్గొన్నారు.

యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదానం



భిక్కనూరు : మండలకేంద్రంలోని యువజన సంఘం ఆధ్వర్యంలో గాంధీచౌక్ వద్ద మంగళవారం అన్నదానం నిర్వహించారు. వినాయకనవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నదానం చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ కార్యక్రమం కొనసాగింది.

ట్రాన్స్‌కో అధికారుల పొలంబాట



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని గోపాల్‌పేటలో ట్రాన్స్‌కో అధికారులు మంగళవారం పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శివారులోని వ్యవసాయ భూములలో ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద లూజ్ వైర్లను సరిచేశారు. కార్యక్రమంలో ఏఈ మనోరంజన్, సబ్ ఇంజినీర్ చంద్రకాంత్, సిబ్బంది సూర్యా తదితరులున్నారు.

వరికి ఎండాకు తెగులు

బాన్సువాడ రూరల్ : ఇటీవల కురిసిన వర్షాలతో దెబ్బతిన్న పంటలతో పాటు తెగుళ్ళ బారిన పడిన వరిపంటను దేశాయిపేట్ క్లస్టర్ ఏఈవో దత్తేశ్వరి పరిశీలించారు. తరుచూ వర్షాలు కురవడం, ఆకాశం ముసురేసి ఉండటంతో వరిపంటకు ఎండాకు తెగులు ఆశించిందన్నారు. రైతులక పలు జాగ్రత్తలు వివరించారు.

కలెక్టరేట్ ఎదుట ఎండీఎం కార్మికుల ధర్నా



కామారెడ్డి టౌన్ : తమ డిమాండ్లను పరిష్కరించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చక్రపాణి మాట్లాడుతూ కార్మికుల పెండింగ్ బిల్లులను చెల్లించాలని, సెంట్రలైజ్డ్ కిచెన్‌ల ఏర్పాటు విరమించుకోవాలని, ప్రభుత్వమే నిత్యావసర వస్తువులను సరఫరా చేయాలన్నారు. అక్టోబర్ 14వ తేదీ లోపు డిమాండ్లను పరిష్కరించకుంటే సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి దశరత్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బాలరాజు, మధ్యాహ్న భోజన కార్మికులు సలీమా, సంగీత, వెంకట్ ఉన్నారు.

మాచారెడ్డికి చేరిన పాదయాత్ర

మాచారెడ్డి : రామారెడ్డి కాలభైరవ స్వామి ఆలయం నుంచి శబరిమలకు బయలు దేరిన అయ్యప్ప స్వాముల మహాపాద యాత్ర మంగళ వారం మాచారెడ్డికి చేరింది. సిద్దిపేట జిల్లా కేంద్రానికి చెందిన గురు స్వాములు అయిత నారాయణ, దుద్దెడ అశోక్ గౌడ్ లోక కళ్యానార్థం ఈ మహా పాదయాత్ర చేపట్టినట్లు వెల్లడించారు. మాచారెడ్డిలో దుద్దెల్లి పరమేశ్వర్, లోయపల్లి శ్రీధర్ రావు, శివ లింగంలు స్వాగతం పలికి భిక్ష ఏర్పాటు చేశారు.



ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

భిక్కనూరు : తెలంగాణ యునివర్సిటీ సౌత్‌క్యాంపస్‌లో ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ కామారెడ్డి జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం, కామారెడ్డి ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎయిడ్స్ అవగాహన ర్యాలీ, 5కే ర్యాలీ పందెం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థుల విభాగంలో ప్రథమ బహుమతిని సౌత్‌క్యాంపస్‌కు చెందిన హరి కార్తీక్, ద్వితీయ బహుమతి నవీన్, తృతీయ బహుమతి ఎస్ఆర్‌కే కళాశాలకు చెందిన సంగమేశ్వర్ విద్యార్థినుల విభాగంలో ప్రథమ బహుమతి కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన జే.సౌమ్య ద్వితీయ బహుమతి అంజలి, తృతీయ బహుమతి సౌత్‌క్యాంపస్‌కు చెందిన సాత్విక గెలుచుకున్నారు. వీరికి ఎన్ఎస్ఎస్ యునిట్ అధికారులు అంజయ్య, హరిత బహుమతులు మెడల్స్ అందజేశారు. అధ్యాపకులు సవిత, యాదాద్రి, రమాదేవి, నర్సయ్య, దిలీప్ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ అకౌంటెంట్ మహేష్ తదితరులున్నారు.



సౌత్ క్యాంపస్‌లో ఫ్లెక్సీలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

చిన్నారుల ఉన్నతికి పాటుపడాలి



పిట్లం(జుక్కల్): మండలంలోని మద్దెల చెరువు ప్రాథమిక ఉన్నత పాఠశాలను మంగళవారం మండల విద్యాధికారి దేవిసింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో నిర్వహిస్తున్న నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్షను పరిశీలించారు. పిల్లల ప్రతిభ నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్ష ఆధారంగా తెలుస్తుందని అన్నారు. హెచ్‌ఎం సుఖ్య, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో బీజేపీదే విజయం



భిక్కనూరు : వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయం తథ్యమని ఆ పార్టీ మహిళ మోర్చా అధ్యక్షురాలు మాలే లక్ష్మి అన్నారు. మంగళవారం భిక్కనూరు మండలం మల్లుపల్లి గ్రామంలో బీజేపీ గ్రామ కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు నారాయణ, నాయకులు సందీప్‌రెడ్డి, వెంకటరెడ్డి, లోకేశ్ రెడ్డి, మమతలు పాల్గొన్నారు.

పంటల పరిశీలన

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంతో పాటు అడ్లూర్ ఎల్లారెడ్డి, మర్కల్, తిర్మన్‌పల్లి, తుక్కోజీవాడి, తిమ్మోజీవాడి, పద్మాజీవాడి, ఉత్తునూర్, వజ్జపల్లి తదితర గ్రామాల్లో మండల వ్యవసాయాధికారితో పాటు విస్తీర్ణాధికారులు పంటలను పరిశీలించారు. ఎక్కువ మోతాదులో నష్టపోయిన రైతుల వివరాలు నమోదు చేసి ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ప్రజాపతి, ఏఈవోలు శ్రీనివాస్ నాయక్, కవిత, శ్రీలక్ష్మి, శిరీష, ప్రణీత రైతులు పాల్గొన్నారు.

పిట్లంలో..

పిట్లం(జుక్కల్): మండలంలోని తిమ్మానగర్ రైతు వేదికలో వ్యవసాయ అధికారులు మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రైతు వేదికలో ఏర్పాటు చేసిన స్క్రీన్‌లో ఆన్‌లైన్ ద్వారా వ్యవసాయ శాస్త్రవేత్తలు పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిణి లావణ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.



పత్తి పంటను పరిశీలిస్తున్న ఏఈవో శ్రీలక్ష్మి

విద్యార్థులకు దుస్తుల అందజేత



బాన్సువాడ : బీర్కూర్ మండల కేంద్రంలో ఉన్న బీసీ బాలుర గురుకుల పాఠశాలను మంగళవారం ప్రత్యేకాధికారి అనిల్‌కుమార్ సందర్శించారు. ఉపాధ్యాయుల, విద్యార్థుల రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థులకు దుస్తువులు పంపిణీ చేశారు. విద్యార్థులతో మాట్లాడారు. వంట గదిని పరిశీలించి కురగాయలు, సామగ్రిపై ఆరా తీశారు. అంతకుముందు అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి విద్యార్థుల ఆరోగ్యంపై టీచర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఎంపీవో మహబూబ్, పంచాయితీ కార్యదర్శి గంగారం, మాజీ ఎంపిపి రఘు తదితరులు ఉన్నారు.

ఖోఖో క్రీడాకారులకు అభినందన



కామారెడ్డి అర్బన్/కామారెడ్డి రూరల్ : పాల్వంచలో సోమవారం నిర్వహించిన జిల్లాస్థాయి ఖో–ఖో సబ్ జూనియర్ బాలురు, బాలికల టోర్నీలో గర్గుల్ ఉన్నత పాఠశాల బాలికల జట్టు తృతీయ స్థానం పొందినందుకు పాఠశాల హెడ్‌మాస్టర్ ఎల్లయ్యతో పాటు టీచర్లు అభినందించారు. క్రీడాకారులు కే వీణ, సీహెచ్ ఝాన్సీ, ఆర్ రాఘవి, ఎస్ రవీణ, సమీరా బేగం, జే మనుశ్రీ, సీహెచ్ మీనాక్షీ, ఎస్ ప్రణవి, కే రవళి, వి నందిని, ఎస్ పవిత్ర, షేక్ సమీరా, శ్రీరాం ఉమాదేవి, గొల్ల అభినయ, ఎస్.రుచిత, సీహెచ్ సునీతను ఉపాధ్యాయ బృందం అభినందించింది.

వసతిగృహంలో కుళ్లిన కూరగాయలు

లింగంపేట(ఎల్లారెడ్డి) : గురుకుల పాఠశాలలు, సాంఘిక సంక్షేమ వసతి గృహంలో కుళ్లిపోయిన కూరగాయలు ఉండడంపై ఎంపీడీవో నరేశ్ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని మైనార్టీ కళాశాల, గురుకుల పాఠశాల, సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో తనిఖీలు నిర్వహించారు. మైనార్టీ గురుకులాల్లో అందిస్తున్న మధ్యాహ్న భోజనం రుచికరంగా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూరగాయలు కుళ్లిపోయి ఉండడంపై విస్మయం వ్యక్తం చేశారు. వాటిని తీసివేయించారు. మరోసారి ఇలా ఉంటే సహించేది లేదని హెచ్చరించారు. ఆయా గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్ కిషన్, వెంకట్రాంలు, వార్డెన్ తదితరులున్నారు.



భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో నరేశ్

అక్రమ నిర్మాణాన్ని తొలగించాలి

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డి మున్సిపాలిటీ 11వ వార్డు పరిధిలోని లింగారెడ్డిపేట ఎస్సీ కాలనీలోని కమ్యూనిటీ హాల్ వద్ద అక్రమంగా నిర్మించిన కట్టడాన్ని తొలగించాలని కోరుతూ కాలనీవాసులు మంగళవారం మున్సిపల్ మేనేజర్ వాసంతికి వినతిపత్రం అందించారు. కమ్యూనిటీ భవనం వద్ద అక్రమంగా నిర్మించిన కట్టడం వలన డ్రెయినేజీ నిర్మాణ పనులకు ఇబ్బందులు కలుగుతున్నాయని వారు విన్నవించారు.



మున్సిపల్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న లింగారెడ్డిపేట ఎస్సీ కాలనీ వాసులు

సంక్షిప్తం

రోగులకు పండ్ల పంపిణీ

బాన్సువాడ : మొహమ్మద్ ప్రవక్త అలైహివసల్లం పుట్టిన నెల సందర్భంగా మంగళవారం బాన్సువాడ ఆస్పత్రిలో హ్యూమినిటీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఆస్పత్రి సుపరింటెండెంట్ విజయలక్ష్మి, హ్యూమినిటీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు హాఫిజ్ షకీల్, జామా మజీద్ కమిటీ అధ్యక్షుడు ఇంతియాజ్ తదితరులు ఉన్నారు.

అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని మర్కల్ స్టేజీ వద్ద మహిళ గురుకుల డిగ్రీ కళాశాలలో అధ్యాపక పోస్టుల కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శోభారాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కామర్స్, ఎకనామిక్స్, బోటనీ, తెలుగు, కంప్యూటర్ సైన్స్, సబ్జెక్టుల్లో ఒక్కొక్క పోస్టు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. అర్హత ఉన్న మహిళ అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈనెల 12న ఉదయం 10 గంటలకు కళాశాలలో నిర్వహించే ఇంటర్వ్యూకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో రావాలన్నారు.

74వ సారి రక్తదానం



కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి రక్తదాతల సమూహం వ్యవస్థాపకులు డాక్టర్ బాలు మంగళవారం 74వ సారి రక్తదానం చేశారు. స్థానిక న్యూరో ఆసుపత్రిలో రక్తహీనతతో బాధపడుతున్న సరస్వతి అనే వృద్ధురాలికి ఓ పాజిటివ్ రక్తం అవసరం కాగా రక్తదానం చేశారు. రక్తదాతల సమూహం ప్రతినిధులు అనిల్‌కుమార్, వెంకటరమణ, జమీల్ అభినందించారు.

మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలి

లింగంపేట(ఎల్లారెడ్డి) : మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా మత్స్య శాఖ అధికారి శ్రీపతిని లింగంపేట మండల మత్స్య సహకార సంఘం సభ్యులు కోరారు. జిల్లాకు కొత్తగా వచ్చిన శ్రీపతిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ జిల్లా కమిటీ అధ్యక్షుడు బట్టు విఠల్, లింగంపేట మండల అధ్యక్షుడు దాసరి సాయికుమార్ తదితరులున్నారు.

వసతి గృహాన్ని లింగంపేటకు మార్చాలి

లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలానికి సంబంధించిన ఎస్సీ బాలికల గురుకుల విద్యాలయాన్ని కామారెడ్డి నుంచి లింగంపేట మండల కేంద్రానికి తరలించాని భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర కార్యదర్శి విఠల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎస్సీ ఎస్టీ కమిషనర్ వెంకయ్య, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. కామారెడ్డిలోని దేవునిపల్లిలో సదుపాయాలు లేక విద్యార్థినిలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

ఘనంగా బలరామ జయంతి

మద్నూర్(జుక్కల్) : డోంగ్లీ మండలంలోని మొగాలో మంగళవారం భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో బలరామ జయంతిని గ్రామస్తులు, రైతులు ఘనంగా నిర్వహించారు. బస్వంత్‌పటేల్, బాబుపటేల్, తదితరులు పాల్గోన్నారు.

పారిశుధ్య పనులు చేపట్టాలి

నిజాంసాగర్(జుక్కల్) : మహమ్మద్ నగర్ మండల కేంద్రంతో పాటు బూర్గుల్, తుంకిపల్లి గ్రామాలను మంగళవారం స్థానిక ఎంపీడీవో గంగాధర్ పరిశీలించారు. ఆయా గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య పనుల తీరును తెలుసుకున్నారు.